క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ శివాలయం 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ స్తంభాల మార్పిడి, డీటీఆర్ పనుల కారణంగా మంగళవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎన్పీ డీసీఎల్ సర్కిల్ కార్యాలయం అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్‌శాఖ టౌన్ –1 పరిధిలోని ట్రంకు రోడ్, కాల్వొడ్డు, హనుమాన్ టెంపుల్, శివాలయం, బొక్కలగడ్డ, పంపింగ్‌వెల్ రోడ్, శ్మశాన వాటిక రోడ్డు, రంగనాయకుల గుట్ట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని టేకులపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో టేకులపల్లి ఫీడర్ లైన్ మరమ్మతుల దృష్ట్యా మంగళవారం ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు టేకులపల్లి, చైతన్యనగర్, సుందరయ్య నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

రామాలయ గౌరవ అధ్యక్షుడిగా ఏలూరి



ఖమ్మంఅర్బన్: నగరంలోని 5వ డివిజన్‌లోని బాలాజీనగర్ శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం నూతన కమిటీ గౌరవాధ్యక్షుడిగా ఏలూరి శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో నూతన హన్మంతరావు అధ్యక్షుడిగా వై.హన్మంతరావు, ప్రధాన కార్యదర్శిగా కోలేటి రాధాకృష్ణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కోయ శ్రీనివాసరావు, బొందిలి నాగేందర్ సింగ్, కోశాధికారిగా గద్దె వెంకయ్యతో, సంయుక్త కార్యదర్శిలుగా నామ లక్ష్మయ్య, లగిశెట్టి వెంకటేశ్వర్లుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ, అధ్యక్ష, కార్యదర్శులను ఆలయ నిర్వాహకులు శాలువా కప్పి సత్కరించారు.

కొనసాగుతున్న కేపీఎల్ టోర్నీ

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం ప్రీమియర్ లీగ్ ట్వంటీ–20 క్రికెట్ టోర్నీ కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌ల్లో అభయ అవెంజర్స్‌పై సీ స్టార్ జట్టు గెలవగా, విశాల్ యాదవ్‌ను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపిక చేశారు. టోర్నీ నిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్‌తో పాటు కూరపాటి వెంకటేశ్వర్లు, ఓలేటి సాంబమూర్తి, మతిన్, వెంకట్, లక్ష్మణ్, నరేష్, శ్రీకాంత్, సందీప్ ఆర్య పాల్గొన్నారు.

ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలి

ఖమ్మంమయూరిసెంటర్: రేపటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం ఆర్టీసీ పీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ... పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు సమయానికి చేరుకునేలా ఆయా రూట్‌లలో బస్సులను నడపాలి కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఫర్వీన్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటలక్ష్మి, నాయకులు వినోద్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు కూసుమంచికి విజయ సంకల్ప యాత్ర

నేలకొండపల్లి: విజయ సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు కనగాల వెంకటరామయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంగళవారం కూసుమంచి లో జరిగే యాత్రకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకురాలు విజయరెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, బీజెవైయం జిల్లా అధ్యక్షుడు ఉపేందర్, హనుమంతరావు, మండల అధ్యక్ష, కార్యదర్శిలు కృష్ణారావు, పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, షర్ఫుద్దీన్, సయ్యద్ మోహీనుద్దీన్, సున్నా వెంకయ్య, బాజా రామకృష్ణ, నాగులమీరా, కందరబోయిన గోపి పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఊరుపేరు భైరవకోన
వినోద	సుందరం మాస్టర్
సాయిరాం	సిద్ధార్థ రాయ్
ఆదిత్య	భ్రమయుగం
శ్రీనివాస	ఈగల్
సుందర్	హను–మాన్

- ఖమ్మం గాంధీచౌక్

విస్తరిస్తే.. మెరుగైన రవాణా

- ఖమ్మం నుంచి వైరా–మధిర రహదారికి లింక్ అయ్యేలా రోడ్డు
- ఇప్పటికే వాహన రాకపోకలతో రద్దీ
- డబుల్ లేన్ చేస్తే ప్రజలకు మరింత ఉపయోగం



అల్లీపురం నుండి కొదుమూరు వరకు సింగిల్ లేన్‌గా ఉన్న రోడ్డు

ఖమ్మంఅర్బన్: ఇప్పటికే ఆ మార్గంలో రహదారి ఉంది.. కానీ అది సింగిల్ లేన్ మాత్రమే. మూడు నియోజకవర్గాలను కలిపేలా ఉన్న ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు తిరుగుతున్నాయి. అధికారులు, పాలకులు స్పందించి ఈ రోడ్డును డబుల్ లేన్‌గా మారిస్తే మెరుగైన రవాణా అందుబాటులోకి రావడమే కాక ప్రమాదాల సంఖ్య తగ్గే అవకాశముంది.

ప్రత్యామ్నాయంగా...

ఖమ్మం నగరం నుండి అల్లీపురం, కొదుమూరు, పెద్దగోపతి, మునగాల, కాసారం ద్వారా వైరా–మధిర ప్రధాన రోడ్డుకు లింక్ అయ్యేలా సుమారు 25 కిలోమీటర్ల దూరం మేరా రహదారి ఉంది. ఇది మూడు నియోజకవర్గాలను కలుపుతుండడం, ప్రత్యామ్నాయ దారి కావడంతో వాహనాలు ఎక్కువగా దీన్ని ఎంచుకుంటున్నారు. ఫలితంగా నానాటికీ ట్రాఫిక్ పెరుగుతోంది. అయితే, సింగిల్ లేన్ కావడంతో ఇక్కట్లు ఎదురవుతున్నందున డబుల్ లేన్‌గా మార్చాలనే డిమాండ్ ఉంది.

విస్తరిస్తేనే మంచిది..

ఖమ్మం అర్బన్, కొణిజర్ల, చింతకాని, వైరా మండలాలకు ఉపయోగపడేలా ఉన్న ఈ రోడ్డు అల్లీపురం నుండి కొదుమూరి వరకు, కొదుమూరి నుంచి పెద్ద గోపతి వరకు సుమారు ఎనిమిది కిలోమీటర్ల మేర ఉండగా.. మరో ఆరు నుంచి ఏడు కిలోమీటర్ల సింగిల్ రోడ్డు మొత్తంగా 15 కిలోమీటర్లను డబుల్ లేన్‌గా విస్తరిస్తే మధిర రోడ్డుకు ఖమ్మం నుండి మూడో ప్రత్యామ్నాయ రోడ్డుగా అందుబాటులోకి వస్తుంది. ఇప్పటికే ఈ రోడ్డులో రైతులు పంట పొలాలకు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతోపాటు ఖమ్మంలో చదువుల నిమిత్తం చుట్టూ తిరిగి వెళ్లాల్సిన విద్యార్థులు బాధలూ తప్పుతాయి. ఇప్పటివరకు ఈ రోడ్డు సింగిల్ లేన్‌గా ఉండడంతో రాకపోకలు సాగించే వాహనాల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే అమరావతి – నాగ్‌పూర్, దేవరపల్లి హైవేకు కూడా కొదుమూరు సమీపంలోనే పెద్ద రింగ్ రోడ్డు నిర్మించి సర్వీసు రోడ్డు ఏర్పాటుచేయనున్నారు. ఈమేరకు ఖమ్మం నుంచి వైరా–మధిర ప్రధాన రహదారికి కలిపేలా ఉన్న రోడ్డును డబుల్ లేన్‌గా విస్తరించాలని మార్గమధ్యలోని గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డు విస్తరిస్తే ఎంతో సౌకర్యం



ఖమ్మం నుండి వయా అల్లీపురం కొదుమూరు రోడ్డును డబుల్ లేన్‌గా మారిస్తే ప్రజలందరికీ సౌకర్యంగా ఉంటుంది. సింగిల్ రోడ్డు అయినా నిత్యం వందలాది ఆటోలు, కార్లు, ట్రాక్టర్లు, లారీలు తిరుగుతుంటాయి. రోడ్డు వెడల్పు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు విస్తరిస్తే సౌకర్యంగా ఉండడమే కాక ప్రమాదాలు తగ్గుతాయి. – సంక్రాంతి నాగేశ్వరరావు, అల్లీపురం

డబుల్ లేన్‌గా మార్చాలి..



ఖమ్మం నగరం నుండి నాలుగు మండలాలు కలిపేలా సింగిల్ లే రోడ్డుగా ఉన్న అల్లీపురం కొదుమూరు, పెద్ద గోపతి రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా మార్చాలి. తద్వారా ఆ మార్గంలో ఉన్న గ్రామాల ప్రజలకు మంచి రవాణా సదుపాయం ఏర్పడుతుంది. ఈ విషయమై అధికారులు, పాలకులు దృష్టి సారించి అభివృద్ధి చేయాలి.

– కొండపర్తి గోవిందరావు, రాఘువాపురం

'పల్స్ పోలియో'ను విజయవంతం చేయాలి




మాట్లాడుతున్న ఎంపీడీఓ యర్రయ్య

నేలకొండపల్లి: మార్చి 3 నుంచి జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ యం.యర్రయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు తప్పనిసరిగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా 4,.5 తేదిలలో వైద్య సిబ్బంది ఇంటింటా తిరిగి పోలియో చుక్కలు వేసే విధంగా కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఏఎన్‌యం, పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ గౌరీశంకర్, మండల పంచాయతీ అధికారి సీహెచ్.శివ, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల డిమాండ్లు పరిష్కరించాలి

ఖమ్మంమయూరిసెంటర్: ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) నుండి భారతదేశం బయటికి రావాలని, మోదీ ప్రభుత్వం రైతుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై.ప్రకాష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాంబాబులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు సోమవారం ఖమ్మం నగరంలో ద్విచక్ర వాహనాల ప్రదర్శన నిర్వహించారు. రైతుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దిగిరాకపోతే మార్చి 14న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, వెంకట్రామిరెడ్డి, నాయకులు మేరుగు సత్యనారాయణ, ఎర్రా శ్రీనివాసరావు, ఎస్‌కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, చెరకుమల్లి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

పాలేరు పాత కాల్వకు నీరు విడుదల చేయాలి



వరిపైరును పరిశీలిస్తున్న నాయకులు

కూసుమంచి: పాలేరు రిజర్వాయర్ నుంచి పాత కాలువకు వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణా రైతుసంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పాలేరు పాత కాలువ పరిధిలోని రైతులను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎండిపోతున్న వరి పైరును పరిశీలించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు కాలువకు నీటిని విడుదల చేయించి రైతులను ఆదుకోవాలని కోరారు. సన్మంతరావు, ఎడవెల్లి రమణారెడ్డి, తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్, ముకుందరెడ్డి, మాధవరావు, ఉపేందర్, గన్యా నాయక్, కర్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను నిరుపేదలకు పంచాలి

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని నిరుపేదలకు పంచాలని బీఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ పి.వి రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. నల్లగట్టు శంకర్, మట్టే నాగేశ్వరరావు, కొమ్ము పూలే, పోలేపంగు మల్సూర్, పల్లెల రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

ముగుగు తొలగించాలి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 41వ డివిజన్‌లో లకారం ట్యాంక్‌బండ్ అలుగుల వద్ద పేరుకుపోయిన ముగుగును తొలగించాలని కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అధికారులను కోరారు. సోమవారం స్థానికుల ఫిర్యాదుతో అలుగుల వద్ద డ్రెయినేజీని పరిశీలించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాలువల్లో పేరుకపోయి ఉన్న ముగుగుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఒత్తిడిని అధిగమించాలి

నేలకొండపల్లి: పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించాలని శాన్వి హాస్పిటల్ న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ శివకృష్ణ అన్నారు. మండలంలోని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఈవూరి ప్రమీలా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఈవూరి ప్రమీలా, పీపీఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల రమణ, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి పేరెంట్స్ కమిటీ చైర్మన్లు వేణుగోపాల్, బీ.సుధాకర్, తిప్పర్తి సైదులు, తంగిరాల నరసింహారావు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

తిరుమలాయపాలెం: ఉపాధి హామీ కూలీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాకుల శివలింగం డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తిమ్మక్కపేటలో ఉపాధి కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. తిమ్మిడి హన్మంతరావు, వెంకన్న, సుంచు రేణుక, గండికోట గోపయ్య, పేరాల తిరుపమ్మ, సుంచు సరిత పాల్గొన్నారు.

వాటర్ ప్యూరిఫయర్ వితరణ



ప్యూరిఫయర్ అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

తిరుమలాయపాలెం: మండలంలోని జల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం విర్బెక్ అనిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో రూ.60 వేల విలువైన వాటర్ ప్యూరిఫయర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం దారా రాజేష్ మాట్లాడుతూ... వందలాది విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వితరణ చేయడం అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ రాజు, హరీష్, ఉపాధ్యాయులు ఫణి, సైదులు, నళిని, రంజిత్ కుమార్, లక్ష్మీరాణి, సురేష్, అరుణ, రవికృష్ణ, లక్ష్మీ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

నేలకొండపల్లి: రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయలైన ఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బైరవునిపల్లి గ్రామానికి చెందిన బీ.మనోజ్, కె.భాను, నవీన్ బైక్‌పై గ్రామం నుంచి నేలకొండపల్లి వైపు వస్తుండుగా అదుపు తప్పి రహదారిపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు స్థానికులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యానికి ఖమ్మం తరలించారు.

రేపటి నుంచి మినీ జాతర

కామేపల్లి: పండితాపురం గ్రామంలోని సమక్క –సారలమ్మ మినీ జాతర కార్యక్రమం బుధవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బోయినపల్లి శ్రీను, దొడ్డ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం అమ్మవార్లను వనం నుంచి తీసుకురావడం, 29న బోనాలు, మొక్కులు సమర్పించుట, మార్చి 1న కంకనాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మినీ జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.


శ్రీనివాసరెడ్డి నియామకంపై హర్షం

ఖమ్మంరూరల్: తెలంగాణా మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి నియామకంపై టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సభ్యులు సోమవారం హర్షం వ్యక్త చేశారు. ఈ మేరకు వరంగల్ క్రాస్‌రోడ్‌లో సంఘం సభ్యులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్‌బాబు, రంగారావు, లక్ష్మారెడ్డి, ఎం.లక్ష్మణ్, బి.అశోక్, కె.రఘురాం తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌డే వేడుకలు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ సైన్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



ఆనాటి గురువులతో పూర్వ విద్యార్థులు

తిరుమలాయపాలెం: విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థితికి చేర్చిన పాఠశాలతో పాటు ఆనాటి గురువులను గుర్తుచేసుకునేందుకు పూర్వవిద్యార్థులు ఒక చోటకు చేరారు. మండలంలోని బీరోలు ప్రభుత్వ పాఠశాలకు చెందిన 1987–88 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులు నర్సింహారెడ్డి, కామేశ్వరరావు, మూర్తి, ప్రభాకర్ రెడ్డి, బ్రహ్మంను సన్మానించి.. స్నేహితులు యోగక్షేమాలను తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు రామసహాయం రామచంద్రారెడ్డి, దేవేందర్‌రెడ్డి, గుండా శ్రీనివాసరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పేరం రమేష్, నర్సిరెడ్డి, నీలమ్మ, రాజ్యలక్ష్మి, గుమ్మడి నర్సయ్య, తిమ్మిడి హన్మంతరావు, చిట్టిమల్ల వెంకన్న, పద్మ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



మాట్లాడుతున్న తుంబూరు దయాకర్‌రెడ్డి

కామేపల్లి: ఆటల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీస్ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బోడేపూడి ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన కామేపల్లి, కారేపల్లి మండలాల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. యువతను ప్రోత్సహించేందుకు బోడేపూడి ట్రస్ట్ ఫౌండేషన్ నిర్వాహకులు రాజా చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన కారేపల్లి మండల టీం సభ్యులకు ప్రథమ బహుమతి రూ.15 వేలు, కామేపల్లి మండల టీం సభ్యులకు రూ.8 వేలు బహుమతితో పాటు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, మేకపోతుల మహేష్‌గౌడ్, గింజల నర్సింహారెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, గుగులోత్ గబ్రూనాయక్, లకావత్ సునీత, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీను,రామకృష్ణ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి



కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వానికి కోరారు. గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్‌కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేసి, పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం టీఎస్‌పీఎస్‌సీతో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇస్తున్న తరుణంలో నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారన్నారు. ప్రభుత్వ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు చదువుకోడానికి కావాల్సిన స్టడీ మెటీరియల్ లేకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు షేక్ నాగులమీర, రాకేష్, ప్రతాప్, అయ్యప్ప, గోపి, వెంకటేష్, సాయి, రాజు, గోపి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధగా చదివితేనే ఉన్నత శిఖరాలకు..



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ సతీష్‌బాబు, పక్కన పాఠశాల డైరెక్టర్లు

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం వీడీవోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల ఎస్సెస్సీ విద్యార్థుల వీడ్కోలు వేడుక సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్‌బాబు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే శ్రద్ధగా చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు. అనంతరం రెజొనెన్స్ డైరెక్టర్లు ఆర్.వీ.నాగేంద్రకుమార్, నీలిమ, శ్రీధర్‌రావు మాట్లాడగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ ఎంపీడీఓకు సన్మానం



మాట్లాడుతున్న ఎంపీడీఓ రామకృష్ణ

రఘునాథపాలెం: మండలంలో పనిచేసిన కాలంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులతో అనుబంధం, అభిమానం ఎప్పటికి మరవలేనిదని బదిలీ అయిన ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన వీడ్కోలు సభలో ఆయనున్న ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అశోక్, ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి, మండల పీఆర్ ఎఈ ఆదిత్యరాజు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శిలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక

ఖమ్మం సహకారనగర్: ప్రముఖ బహుళజాతి సంస్థ ఆర్‌జీ2 ఐటీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి తమ కళాశాల విద్యార్థులు 32 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఎస్‌బీఐటీ చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కార్పొరేట్ డెవలప్‌మెంట్ ట్రెయినీ ఉద్యోగాల కోసం సోమవారం కళాశాలలో నిర్వహించిన ఈ డ్రైవ్‌కి 168 మంది విద్యార్థులు పాల్గొనగా 32 మంది విద్యార్థులు తుది పరీక్షలో ఉద్యోగానికి అర్హత సాధించారన్నారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక ఆదాయం 3.5 లక్షల రూపాయల వేతనం లభిస్తుందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. ధాత్రి, డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు, టీపీఓ సవిత, కోఆర్డినేటర్ ప్రభాకర్, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, కంపెనీ హెచ్‌ఆర్ హెడ్ అవినాష్, సంస్థ ప్రతినిధులు గావిన్, ఇయాన్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: సైన్స్ ఒలంపియాడ్‌లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని విన్‌ఫీల్డ్ డైరెక్టర్లు గద్దె పుల్లారావు, మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్‌లు తెలిపారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఒలంపియాడ్ పరీక్షని న్యూఢిల్లీ ఎస్ఓఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించగా 15మంది విద్యార్థులు మెడల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పతకాలు సాధించారన్నారు.

అభివృద్ధికి నిధులు కేటాయించాలి

నేలకొండపల్లి: నేలకొండపల్లి ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఉస్మానియా యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపగాని ఆనంద్ కలిసి వినతి పత్రం అందించారు. మండలానికి చెందిన ఆనంద్ మంత్రిని సోమవారం హైద్రాబాద్‌లో కలిసి పలు విషయాలను మంత్రికి వివరించారు. అదే విధంగా భద్రాచలం నుంచి హైద్రాబాద్ వెళ్తున్న బస్సులను వయా నేలకొండపల్లి మీదుగా వెళ్లే విధంగా ఆదేశించాలని కోరారు.

స్వర సుమార్చన వార్షికోత్సవం

ఖమ్మంగాంధీచౌక్: స్వర సుమార్చన సంగీత సమూహ ద్వితీయ వార్షికోత్సవం సోమవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఖమ్మం నగరంతో పాటు పలు వంటి ప్రాంతాలకు వారు. అన్నమాచార్య కీర్తనలను వినిపించి అలరించారు. చెందిన వారు నగరానికి చెందిన శ్రీలత, లక్ష్మమ్మల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రమాకుమారి, సువర్ణ, శారద, నారాయణి, జ్యోతి, ఫణి మాధవి, దేవిక, శ్రీకళ, మంజుల, అనిత, మాధవి, తిరుమల, జయలక్ష్మీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న జి.రామయ్య

ఖమ్మంమయూరిసెంటర్: మూడు విప్లవ పార్టీల ఐక్యత బహిరంగ సభకు కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో కదిలిరావాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘ ముఖ్యనాయకుల సమావేశంలో రామయ్య మాట్లాడుతూ.. మతోన్మాదానికి, పాసిజానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఊడు పార్టీల ఐక్యమవుతున్న సందర్భంగా మార్చి 3న ఖమ్మంలోని పెవిలియన్ మైదానంలో భారీ బహిరంగ సన జరుగుతుందని, ఈ సభకు జిల్లాలో ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు కంకణాల శ్రీనివాస్, జెట్టి గురవయ్య, కొయ్యల శ్రీనివాస్, దున్న గురవయ్య, నారాయణ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

విప్లవోద్యమం ఐక్యతకే మాస్‌లైన్...

విప్లవోద్యమం ఐక్యత కోసమే మూడు పార్టీలు ఒకే పార్టీగా విలీనం అవుతున్నాయని, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ గా ఏర్పడుతుందని ప్రజాపంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్, సీవై పుల్లయ్యలు అన్నారు. సోమవారం నగరంలోని ఎస్ఎస్‌పీ క్యాంపులో మాస్‌లైన్ మహాసభలను, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజాపంథా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖమ్మం వేదికగా జరిగే పార్టీల విలీన మహాసభలను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ శిరోమణి, జిల్లా కార్యదర్శి మంగతాయి, పార్టీ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, శ్రీనివాస్, కోయ్యల శ్రీను, వెంకటేష్, చంటి, రవీందర్, చందు తదితరు పాల్గొన్నారు.